శీర్షిక: తొలకరి

# జస్ట్ ఫర్ ఎ ఛేంజ్

– కె.బాలకృష్ణ

"నువ్వేం చేస్తావో నాకు తెలీదు, అమూల్య నాక్కావాలి... నీకు బాగా థిక్కెస్టు ఫ్రెండు కదా. ఆ మాత్రం హెల్ప్ చేయలేవా? ఎనీవే ఐయామ్ స్లీపింగ్ విత్ హెర్ టు నైట్!! అంటూండగా కారు స్టార్టయింది. తరువాత మాటలు గాల్లో కలిసిపోయాయో నాకు సరిగ్గా విని పించలేదో మొత్తానికి ఆ షాకులో ఎంత సేపున్నానో తెలియదు.

"ఏమిటి సరూ! ఏమిటే మీవారి మీద మరీ ప్రేమ ఎక్కువయి పోయి నట్టుంది. శ్రీవారి కారు ఈసరికి ఆఫీసుకు చేరుకున్నా అమ్మగారు వీథి గుమ్మంలోనే వుండిపోయారు. రాత్రి జ్ఞాపకాలా!" నా భుజాలు పట్టిచిలిపిగా కుదుపుతూ అడిగింది అమూల్య.

ఏమని సమాధానం చెప్పను?

అసలేం మాట్లాడను? మౌనంగా హాల్లోకి నడిచేను.

"ఏయ్ మాన్. ఏంటే అలా డీలా అయిపోయావు. ఎనీథింగ్ సీరియస్?" ఈసారి నా కళ్ళలోకి సూటిగా చూడ్డానికి ప్రయత్నిం చింది అమూల్య. కళ్ళల్లో సుడులు తిరుగుతున్న కన్నీటి తెరలు. బొట్లు బొట్లుగా చెంపను తాకుతూ జారి పోతున్నాయి.

"ప్లీజ్ సరూ. వాట్ హాపెండ్. నాతో చెప్పవూ"? గోముగా పసి పాపను బుజ్జగించినట్టు నన్ను బుజ్జ గిస్తూ అడిగింది.

ఎలా చెప్పను? విన్నా మా వారు ఈ రాత్రికి కావాలంటున్నారని చెప్పనా! నా మీద నమ్మకంతో వాళ్ళాయ నొక్కదాన్నే హైదరాబాద్ పంపిం చాడు. ఇంతకు ముందు వచ్చిన ప్పుడు మా వారి దృష్టిలో పడకుండా వెళ్ళిపోయింది. గనుక ఇద్దరం బతికి బట్టకట్టాం. ఇప్పుడు ఆయన చూశారు. ఆయన నిర్ణయించుకు న్నారు. మొండి మనిషి-అనుకున్న దాన్ని సాధించే విషయంలో ప్రాణాన్ని సైతం లెక్క చేయరు. నాకున్న మంచి స్నేహితురాలు అమూ ల్యకు ఈ విషయం చెబితే? నన్నూ నా కాపురాన్ని ఎంత అసహ్యించు కుంటుంది. మళ్ళీ జీవితంలో నా మొహం చూస్తుందా? లక్ష ఆలోచ నలు. నరాలు చిట్లి పోతున్నాయి.

"నీలో నువ్వే ఆలోచించుకుంటే పరిష్కారం దొరుకుతుందా నంజా" అంది సీరియస్‌గా. ఈసారి అమూల్య ముఖంలో సీరియస్ నెస్ చోటు చేసు కుంది. నా కాపురం గురించి తెలుసుకోవాలనుకుంటోందా? లేక తెలిసే మాట్లాడుతూందా?

నాకు అర్థం కాలేదు.

"కమాన్ చెప్ప. నువ్వు చెప్పక పోతే గోదావరికి బయలుదేరి వెళ్ళి పోతాను. లేవోయ్. నా సెలవులన్నీ వచ్చిన రోజునే అయిపోయాయి. నీతో హేపీగా స్పెండ్ చేద్దామను కుంటే వాటీజ్ దిస్ నాన్సెన్స్!" అంది.

చెప్పక తప్పదనిపించింది.

అసలు ఫస్ట్ నైట్‌నుంచే మొదలు పెట్టాలి– మొత్తం నా కాపురం అర్థం కావాలంటే!

* * * *

"ఫస్ట్‌నైట్ సినిమాల్లో ఎరేంజ్ చేసి నట్లు చేయలేదు. మేడమీద డబుల్ బెడ్డూ, సువాసనలు వెదజల్లే పూల మొక్కలు. పున్నమి తెల్లటి వెన్నె లను పరుచ[illegible]ంది మా టెర్రస్. అమ్మా, నాన్నా నా సుఖం కోసం, కట్నం ఎక్కువే అయినా ఆఫీసర్ని, అందగాడు–సంఘంలో హోదా వున్న వాడ్నే చేశారన్న ఆనందం అణువ ణువులోనూ వుంది.

"నా జీవితంలో మొట్టమొదటిసా రిగా రెప్పార్పకుండా మింగేసేలాచూ సింది ఆయన్నే. ఎంత చూసినా తనివి తీరడం లేదు. ఎంత అంద గాడు! అసలు సినిమా హీరోలు ఎందుకుపనికివస్తారు. నా దగ్గరకు వచ్చి "ఫస్ట్‌నైట్‌లో పాలగ్లాసూ, ద్రాక్ష పళ్ళూ, స్వీట్సూ, ఇవన్నీ ట్రాష్, ఓల్డ్ ట్రెడిషన్. అందుకే అవేమీ లేకుండా ఇక్కడ అంటేనువ్వు నేను పైన ఆకాశం మనం ఏం చేస్తున్నా, ఎలా చేస్తున్నా ఎవరికీ తెలియదు. సేరం టాళ్ళు ఎవరినీ రావద్దని సీరియస్‌గా చెప్పేశాను. మన మధ్య వాళ్ళెందుకు, పానకంలో పుడకలాగా" అంటూ అందంగా నవ్వుతుంటే అబ్బ ఎంత బావున్నాడో...దగ్గరకు తీసుకున్నాడు. ఆ స్పర్శ ఎంత తియ్యగా వుందో చెప్పలేను. వణుకుతున్న పెదవుల్ని అందుకున్నాడు.

తొలిముద్దు అనుభవం – మరచి పోలేను.

"నాకు డ్రస్సుంటే బాగోదు" అన్నాడు చెవిలో గొణుగుతూ.

నాకు భయమేసింది. తటపటా ఇస్తుండగా క్షణాల్లో నన్ను పాల రాతి విగ్రహంలా మంచోబెట్టాడు. ఆ తరువాత నాలో ప్రతి అంగం మీదా కవిత్వం చెప్పి మెప్పించాడు. బహుశా స్వర్గమంటే ఇలాగే వుంటుం దేమో అనిపించింది. ఎంత తీయని అనుభూతి! మొగ్గలా ముడుచుకు పోయిన నన్ను పువ్వులా మలచు కున్నాడు. ఇద్దరం చెరిసగమయి పోయాం. ఏ సగమెవరమో తెలి యని తమకంలో తడిచి ముద్ద యిపోయాం. వళ్ళంతాదూదిపింజలా తేలిపోతూంది. నేనెంత అదృష్టవంతు రాల్ని, నాలో నేనే మురిసిపోయాను.

"ఇది ఫస్ట్ ఎక్స్ పీరియన్సా!" ఆ యన గొంతు విని తుళ్ళిపడ్డాను. క్షణం తేరుకోలేక పోయాను.

"అడిగిన దానికి సమాధానం చెప్పవేం?" సిగరెట్ వెలిగిస్తూ అడి గారు. తలదించుకుని మావులు నేల కురాస్తూ పైటతో చెవులు కప్పకొని ఓరగా మంచున్నాను.

"కాలేజీలో చదువుకున్న రోజుల్లో ఎవరినీ ప్రేమించలేదా?" సూటిగా

నా కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు.

ఆ ప్రశ్నను డైజెస్ట్ చేసుకోవడం చాలా కష్టమయ్యింది. యాంత్రికంగా లేదన్నట్టు తల వూపాను.

"నాన్సెన్స్! ఇంత అందంగా వున్న నిన్ను ఎవ్వరూ-ఏ ఒక్కరూ ప్రేమించలేదంటే నేను నమ్మేటంతటి ఫూల్‌ని కాను. యూగాట్ ఇట్ చెప్తే. నీ మనసును దోచుకున్న ప్రియుడెవరో చెప్తేసెయ్. ఫస్ట్‌నైట్ ఫ్రీ ఎండ్ ఫ్రాంక్‌గా వుండాలి. నువ్వు నీ ఎక్స్‌పీరియన్సెస్ చెప్తే. నేను నా ఎక్స్‌పీరియన్సెస్ చెబుతాను!" అంటూ ఉత్సాహంగా ముందుకు జరిగాడు. నన్ను దగ్గరకు తీసుకున్నాడు. అతని గుండెల మీద వాలిపోయాను.

"కమాన్ డియర్ చెప్తే" అంటూ నా గెడ్డం పుచ్చుకుని బ్రతిమాలుతున్నట్టుగా అడిగాడు.

"నా కట్లాంటి దరిద్రపు ఎక్స్‌పీరియన్స్ ఏమీ లేవండీ. ప్లీజ్! ఇంకెప్పుడూ ఇలాంటి ప్రశ్నలు వేయొద్దండీ!" ధైర్యం చేసి బయటకి అనేశాను. జోకులాగా ఫీలయ్యి పగలబడి నవ్వసాగాడు.

"ఫెంటాస్టిక్ పరూ. పోనీ నా ఎక్స్‌పీరియన్స్ చెప్పమంటావా" అంటూ చెప్పబోతుండగా అతని నోటికి అడ్డంగా నా చెయ్యి వుంచి "ప్లీజ్ నన్ను క్షమించండి! టాపిక్ మార్చండి" అన్నాను.

"అరరె ఇది చాలా ఇంట్రెస్టింగ్ టాపిక్. నా ఫస్ట్ లవ్ లలిత. చాలా స్మార్ట్‌గా వుంటుంది. పిక్నిక్‌లో ఒకటయ్యాం. చాలా బాగా కోఆపరేట్ చేస్తుందిలే. కిస్ ఇచ్చిందంటే అయిదు నిమిషాలు వదలమన్నా వదలదు. ఇక సెక్స్‌లో పాల్గొంటే ఒక రోజంతా తను లేవదు. నన్ను లేవనివ్వదు! మోస్ట్ టపికల్ చాప్!" అన్నాడు జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ.

"అయిపోయింది.

జీవితంలో ఏది వినకూడదని స్త్రీ కోరుకుంటుందో అది వినేశాను. భూమి, ఆకాశం కలిపి తిరుగుతున్నట్టు అనిపించింది. ఆ రోజు నుంచి ప్రతిరోజూ ఒక ఫ్లాష్ బ్యాక్ చెప్పేవారు. ఆ తరువాత



"జస్ట్ ఫర్ ఎ ఛేంజ్" అంటూ తన ఆఫీసు స్టాఫ్‌ని ఇంటికి తెచ్చుకునేవారు. ఏం చేయగలము? ఎలా ప్రతిఘటించగలము!? తను ఎవరితో ఎలా ఎంజాయ్ చేశాడో చెబుతుంటే చావాలనిపిస్తుంది. నిజం చెప్పొద్దూ చావడానికి కూడా ధైర్యం చాలడం లేదు. బ్రతుకు మీద ఆశ వుంది. బ్రతకాలని వుంది. అమూల్యా!" అంటూ భోరున ఏడ్చేసింది పసిల్లలా.

"ఇట్సాల్‌రైట్! అంతేకదా. ఈ మాత్రం దానికి ఇలా డీలా పడిపోతే ఎలాగే మీ వారికి నేను కావాలి. ఓ.కె. మేడ మీద ఎరేంజ్ చెయి నేను రెడీ. బట్ నువ్వు నేను చెప్పినట్టు చెయ్యాలి" అంటూ చేతిలో చెయ్యి వేయించుకుంది.

* * * *

"సరూ మై స్వీట్ హార్ట్... యూ ఆర్ గ్రేట్. పురాణ కథల్లో అనసూయో, అప్పలమ్మో ఎవరో మొగుడికోసం ఎవరో గ్లామర్ గ్యాళ్ కాళ్ళు పట్టుకుందట. నువ్వు నీ ఫ్రెండ్ కాళ్ళుపట్టుకున్నావు. ఇప్పుడు మూరు పైసల భారత నారివి. హిందూ స్త్రీవి అనిపించుకున్నావు. పతివ్రతల లిస్టులో చేరిపోయావు. ఎక్కడ మీ ఫ్రెండ్. అ...మూల్య!" అంటూ హుషారుగా అప్పయిర్ మెట్లెక్కి మేడ మీద హాల్లోకి పరుగు తీశాడు.

"వెల్‌కమ్ డియర్. ఎవార్మ్ వెల్‌కమ్. మైడియర్ మోహనా!" అంటూ చేతులు చాచింది అమూల్య.

వైట్ ట్రాన్స్‌పరెంట్ చీరలో మెరిసిపోతోంది. రివ్వున వెళ్ళి గాఢంగా కౌగలించుకోబోయాడు.

"డోంట్ బి సిల్లీ. తొందర పడతారెందుకూ అప్పుడే అంత తొందరయితే తెల్లార్లూ ఏం చేయాలని?" అమూల్య కసిగా అడిగింది.

"ఓహ్, వండర్‌ఫుల్ పాయింట్. చెప్పు వాట్ దూయూ వాంట్. ఎనీ హాట్ ఆర్ కూల్. లిక్కర్స్ ఏమి తెప్పించమంటావు?' ' దగ్గరకు జరుగుతూ అడిగాడు.

"అబ్బ అనవసరంగా టైమ్ వేస్టు చేస్తున్నారు. మీ ఎక్స్‌పీరియన్సెస్ చెప్పండి!" అంది అమూల్య మత్తుగా.

"మైగాడ్, అసలు నాక్కావలసిన ఆడది ఇలా వుండాలి. మన ఇద్దరి టేస్టులూ కలిసేయి. గత జన్మలో ఒక వేళ జన్మలంటూ వుంటే నువ్వు డెఫినెట్‌గా నా భార్యవై వుంటావు. ఒకవేళ వుండకపోతే వచ్చే జన్మలో అవుతావు. బైదిబై నా ఎక్స్‌పీరియన్సెస్ అడిగావు కదూ. నెంబర్ వన్ రోజా. చాలా అందంగా వుంటుంది. నీలాగే" అన్నాడు అమూల్య బుగ్గను చిదిమి.

"లలితకదూ?" ఎదురు ప్రశ్నవేసింది అమూల్య.

"సరూ నీ మైండ్ చెడగొట్టింది. అసలు నా ప్రీవియస్ ఎక్స్‌పీరియన్స్‌తో టైమ్ వేస్ట్ చేయవద్దు. నా గురించి సరూ అన్నీ చెప్పేసింది కదా. నువ్వు అలా డ్రెస్‌తో వుంటే బాగోదు. నేకెడ్‌గావుంటే నాకిష్టం. కమాన్ కోఆప్" అంటూ పైటలాగాడు. క్రిందనుంచి నవ్వులు వినిపిస్తున్నాయి. సరూ నవ్వులు.

సరూతోపాటు ఎవరో మగగొంతు కూడా వినిపిస్తోంది. మోహన్ క్షణం ఆలోచనలో పడ్డాడు.

"క్రింద ఎవరు?" అనుమానంగా అడిగాడు.

"ఎవరయితే మీకేం... కమాన్ డియర్ టైమ్‌వేస్ట్ చేయకండి!" అంటూ అమూల్య చెయ్యి పట్టుకు లాగింది. దగ్గరకు రాబోయాడు. క్రిందనుంచి మళ్ళీ పగలబడి నవ్వుతున్న నవ్వుల శబ్దం. ఆడమగల గొంతులు మిళితమై వినిపిస్తున్నాయి. "క్రింద ఎవరూ నీ బోయ్ ఫ్రెండా!" ఈసారి సీరియస్‌గా అడిగేడు. అమూల్య సమాధానం చెప్పలేదు.

"ఎవరు అతగాడు చెప్పవూ" అరిచాడు మోహన్.

"మా ఆయన!"

"నువ్వు నా దగ్గరికి వస్తున్నట్టు తెలుసా?" కంగారు పడుతూ అడిగేడు.

"తెలుసు!" తాపీగా చెప్పింది.

"అంటే?"

"అంటే- తమరు నన్ను ఎలాగయినా కావాలన్నారు కదా. మీ ఆవిడ మా వారికాళ్ళు పట్టుకుంది. మా వారు ఒప్పుకున్నారు. బట్ ఒక షరతు మీద! మరి మా వారికీ ఎంటర్‌టైన్‌మెంట్ కావాలి కదా. అందుకు మీ ఆవిడను కోరుకున్నారు. అర్థమయ్యేట్లు చెప్పింది అమూల్య.

"సరూ ఒప్పుకుందా?"

"తప్పదుకదా. మీరు నన్ను కావాలనుకున్నప్పుడు మా వారు మీ ఆవిడ్ని కావాలని కోరుకోవడంలో తప్పులేదుగా" అంది అమూల్య.

"మధ్యలో మీ ఆయన ఎప్పుడొచ్చాడు?"

"మేమే రప్పించాం. అబ్బ రండీ!" అంటూ ముందుకు జరిగింది అమూల్య.

"నో. ఇలా జరగడానికి వీలులేదు. సరూ... సరూ... యూ డెవిల్!" అంటూ క్రిందకు పరుగులంకించుకున్నాడు.

సోఫాలో అమూల్య మొగుడు పడుకున్నాడు. కాళ్ళ దగ్గర సరూ కూర్చుంది. మొగుడి రాకను పట్టించుకోలేదు.

"సరూ ఎంతకు తెగించావ్?" అంటూ చాచి చెంప దెబ్బ కొట్టబోయాడు. ఆ చేతిని అలాగే గాల్లోనే అదిమి పట్టుకున్నాడు అమూల్య భర్త సుందరం.

"వాటీజ్ దిస్. ఎన్ని గుండెలు?" మోహన్ అసహనంగా అరిచాడు.

ఆ ప్రశ్నే నేనూ వేస్తున్నాను. ఎన్ని గుండెలు. నువ్వసలు చదువుకున్నావా? చదువుకుంటే ఇదేనా సంస్కారం?"

"నువ్వు చేసే పనేమిటి?"

"ఇడియట్. సరూ నాకు చెల్లెల్లాంటిది. నీ కళ్ళు తెరిపించాలనే అమూల్యా నేనూ ఈ నాటకం ఆడాము. పరాయి ఆడవాళ్ళతో పొందు అంత సుఖంగా వుంటుందేం. నీ భార్య శీలవతిగా వుండాలి. నీ భార్య కళ్ళ ముందు ఊరందరి భార్యల శీలంతో ఆడుకోవాలి. ఛీఛీ. పేరుకు పెద్ద ఆఫీసరువి. నీ నిజస్వరూపం బయటపడితే ఎంత అసహ్యించుకుంటారో ఎప్పుడయినా ఆలోచించావా? సరూ కాపురం సరిదిద్దడం కోసం నేనూ అమూల్యా గనుక సరిపెట్టుకున్నాం. అదే మరొకరయితే ఎన్ని అనర్థాలకు దారి తీసేది? నీ భార్య మీద పరాయి మగాడి చెయ్యి పడితే నీ కెలా ప్రాణం విలవిల్లాడిపోతుందో పరాయి మగాళ్ళకీ అలాగే వుంటుంది. ఇక నుంచైనా ఒళ్ళు దగ్గరుంచుకుని ప్రవర్తించు. వస్తా చెల్లెమ్మా" అంటూ సుందరం మోహన్ సమాధానం కోసం ఎదురు చూడకుండా బయటికి నడిచాడు. అమూల్య బయటికి వెళ్తూ "కూల్ డౌన్ మిస్టర్ మోహన్. జీవితం విలువైనది. పవిత్రమయినది. క్షణికావేశంలో తుచ్ఛమయిన సుఖంకోసం గుడ్డిగా ప్రవర్తించకు. బంగారు బొమ్మలాంటి భార్యకు అన్యాయం చేయకు బాయ్!" అంటూ పరుగులాంటి నడకతో బయటికి నడిచింది అమూల్య.

"సరూ మెత్తగా కనిపించి ఎంత నాటకం ఆడావు. ఇదంతా ఎందుకు చేశావ్?" మోహన్ అడిగాడు.

సరూ గోముగా అతని గుండెల మీద వాలిపోతూ "మీరు అంటూ వుంటారుగా 'జస్ట్ ఫర్ ఎ ఛేంజ్' అని. అందుకోసం, నా కోసం కాదు. మీ కోసం, మిమ్మల్ని శాశ్వతంగా గెలుచుకోవడం కోసం. ఒక మంచి మార్పుకోసం" అంటుండగా మోహన్ వొణుకుతున్న సరూ పెదవుల్ని అందుకున్నాడు తనలో కలిగిన కనువిప్పుకి కృతజ్ఞతగా.

అమ్మ: ఏరా మంచం క్రింద దూరి ఏం చేస్తున్నావురా?
కొడుకు: దోమలకు కనబడకుండా మమ్మీ.
అమ్మ: ???
—ఎస్.కె.సమీర్‌బాబు, ఒంగోలు.